VISALAANDHRA Phone 6376

ఉదయం

విశాలాంధ్ర

Regd. No. H. 203

నం 240

సంపుటి 17, సంచిక 64 | విజయవాడ 14—6—1967 బుధవారం | 4 పేజీలు 12 పై.

విశాలాంధ్ర చందా వివరాలు

దిన పత్రిక 12 పైసలు; ఆదివారం సంచిక 15 పైసలు

	వోటెంటు ద్వారా		పోస్టు ద్వారా
నెలకు	రు. 3-75	...	రు 4-25
3 నెలలకు	రు. 11-25	...	రు 12-75
6 నెలలకు	రు. 22-00	...	రు 25-50
సంవత్సరానికి	రు. 44-00	...	రు. 51-00

దేశవ్యాపిత సమ్మెకు నూనె, సహజ వాయువు ఉద్యోగుల తీర్మానం

బరోడా, జూన్ 13

రెండు మాసాలలోపుగా తమ వేతనాలను పెంపుదల చేయకపోతే దేశవ్యాపితంగా తాము సమ్మె చేయడానికి సిద్ధంగా వున్నామని నూనె, సహజవాయువు కమిషన్‌కు చెందిన ఉద్యోగుల సమావేశ నేడిక్కడ తీర్మానించింది.

పశ్చిమాసియాలో అమెరికన్ల ప్రత్యక్ష జోక్యం నివారణ

సోవియట్ ప్రభుత్వ దృఢవైఖరి వల్లనే సాధ్యమైందని శ్రీ డాంగే స్పష్టీకరణ

సామ్రాజ్య వ్యతిరేక ప్రాతిపదికపై అరబ్ రాజ్యాలను ఏకంచేసిన నాజర్ కృషికి ప్రశంస

న్యూఢిల్లీ, జూన్ 12

పశ్చిమాసియా యుద్ధంలో ఇజ్రాయిల్ తరపున అమెరికా బాహాటంగా జోక్యం కల్పించుకోకుండా విరోధించడం ద్వారా, అరబ్ రాజ్యాలకు సోవియట్ గొప్ప సహాయంచేసిందని కమ్యూనిస్టుపార్టీ అధ్యక్షులు శ్రీ డాంగే నేడిక్కడ ఒక బహిరంగసభలో స్పష్టం చేశారు. అరబ్ రాజ్యాలన్నింటినీ సామ్రాజ్య వ్యతిరేక ప్రాతిపదికపై ఒక త్రాటిపై నిలబెట్టడంలో అధ్యక్షుడు నాజర్ ప్రశంసాత్మకమైనపాత్ర నిర్వహించారని శ్రీ డాంగే స్పష్టంచేశారు

అరబ్-ఇజ్రాయిల్ యుద్ధంపట్ల భారత ప్రభుత్వం అవలంబించిన వైఖరి సామ్రాజ్యవాదానికి వ్యతిరేకమైనది, జాతీయతకు అనుకూలమైనది తనకు దానిని తాము బలపర్చుతున్నామని నేడిక్కడ ఆదివారం ఆమెరికా సంయోగ సంఘం ఏర్పాటుచేసిన బహిరంగ సభలో ప్రసంగిస్తూ కమ్యూనిస్టుపార్టీ అధ్యక్షులు శ్రీ ఎస్. ఏ. డాంగే, శ్రీ కృష్ణమీనన్, శ్రీ కె.డి. మాలవ్యాలు పాల్గొనాలని చెప్పారు.

"భారత ప్రభుత్వానికి అనలుఒక విధానం అంటూ లేదు. కాని ఈ సందర్భంలో అనుకోకుండా అది సరియైన విధానం తీసుకొంది" అని శ్రీ డాంగే అన్నారు.

ఎదాని శ్రీమతి ఇందిరాగాంధి వివరించిన ప్రభుత్వ విధానాన్ని ఆ ప్రసంగం ద్వారా కమ్యూనిస్టుపార్టీ కాంగ్రెస్‌లో ఐక్య సంఘటనను నిర్మించే ప్రతిపాదనలో చీలికను సృష్టించినదన్న విషయాన్ని శ్రీ డాంగే నవ్వుతూనమిస్తూ ఇది యథార్థంకాదని, నిజానికి చీలిక కాంగ్రెస్‌లోనే ప్రారంభమైనదన్నారు

భారత దేశానికి స్వాతంత్ర్యం సిద్ధించక పూర్వం, దురాక్రమణవాదిగా దండయాత్రలు సాగిస్తున్న హిట్లర్ బలగాలను, జపాను మూకలను చూసి సంతోషించిన ఎబ్బడులు కొందరు ఈనాడు కేంద్రంలో మంత్రులుగా వున్నారని శ్రీ డాంగే నిందించారు.

హిట్లర్ హంతక ముఠా యూదులను దారుణంగా హింసించినమాట నిజమే. కాని, ఆయూదులే ఈనాడు అంగ్లో - అమెరికన్ సామ్రాజ్యవాదుల ప్రోద్బలంతో అరబ్ ప్రజలను పీడిస్తున్నారని శ్రీ డాంగే అన్నారు. ఆనాడు హిట్లరు ముఠాను తాను వ్యతిరేకించినట్లుగానే ఈనాడు యూదులమధ్య జాతీయతను వ్యతిరేకిస్తున్నానని శ్రీ డాంగే అన్నారు.

నాజర్‌కు ప్రశంసలు

శ్రీ డాంగే పశ్చిమాసియాలో నాజర్ పాత్రను ప్రశంసించారు.

నాజర్ నాయకత్వంలో బర్మా అరబ్ రిపబ్లిక్ అమ్మదయకర రాజ్యంగా యావాదినదం, శత్రులకు, కాపాలాకాలకు, సైనికతనకు

(మిగతా 2 వ పేజీలో)

బౌమిదిన్ మాస్కో ఆగమనం

మాస్కో, జూన్ 12

ఆల్జీరియా ప్రధాని బౌమిదిన్, విదేశాంగ మంత్రి అబ్దుల్ అజీజ్ బౌతెఫ్లికాలు సోవియట్ ప్రభుత్వ నాయకులతో పశ్చిమాసియా సమస్యపై ఉన్న తక్షణ సంరక్షణను అరికట్టడానికి ఈ రోజు మాస్కో వచ్చారు. సోవియట్ ప్రధాని కోసిగిన్, విదేశాంగ మంత్రి ఆయనను స్వాగతమిచ్చారు.

బౌమిదిన్‌తో పాటు కొంతమంది ఆల్జీరియా విదేశాంగాశాఖ ఉన్నతాధికారులు కూడా వచ్చారు. ఈ రోజు రాత్రే బౌమిదిన్ ఎర్రకుడు సోవియట్ నాయకులతో చర్చలు ప్రారంభిస్తారు.

యుగోస్లావియా, అరబ్ దేశాల వైఖరి ప్రతినిధులు, కొన్ని ఆఫ్రికా దేశాల రాయబారులు, అరబ్, ఆఫ్రికా, ఆస్యా దేశాల విదేశాధ్యక్షులు, బౌమిదిన్‌కు స్వాగతమిచ్చటానికి విమానాశ్రయానికి వచ్చారు.

పెకింగ్ పాలకుల హాస్యాస్పద ప్రకటనలు

పశ్చిమాసియా గురించి చైనా నాయకుల ధోరణిపై 'ఇజ్వెస్తియా' వ్యాఖ్య

మాస్కో, జూన్ 12

ఇజ్రాయిల్‌కు వ్యతిరేకంగా పోరాడడానికి అరబ్ దేశాలు ఏకో తప్పకుండా తలెత్తుతాయంటూ చైనాచేస్తున్న ప్రకటనలు హాస్యాస్పదంగా వున్నాయని సోవియట్ ప్రభుత్వ పత్రిక 'ఇజ్వెస్తియా' నేడు వ్యాఖ్యానించింది.

అవసరమైతే తన 70 కోట్ల జనాభాను అరబ్ దేశాలకు సహాయంగా పంపగలమని చైనా నాయకులు చేస్తున్న ప్రకటనలు బొగోళ, రచనా, సైనిక అంశాలను దృష్టిలో పెట్టుకొని చేసిన వేనా? ఈ వాగ్దానాన్ని అమలు జరపడం సాధ్యమేనా? అని ఆ పత్రిక ప్రశ్నించింది.

పెకింగ్‌నుంచి వెలువడుతున్న ఈ ప్రకటనలపట్ల రాజకీయవాదులు తలపెట్టిన కవ్వింపు చర్యలైనా కానీ లేదా గతగడ వదిలిపోయే పెటీ బూర్జువా వర్గం ప్రదర్శించే నిస్సహాయ మితమైన అసంతృప్తులైనా కానీ జాతీయ విమోచనోద్యమం అంతిమ విజయం సాధించగలదన్న నమ్మకం లేని వారు మాత్రమే ఈ రకమైన ధోరణిని ప్రదర్శిస్తారని ఆ పత్రిక వివరించింది.

దలైలామాకు రాజకీయఅండదండలు

తమ పరిశీలనలో వున్నదని రాజ్యసభలో శ్రీ చాగ్లా ప్రకటన

న్యూఢిల్లీ, జూన్ 13

దలైలామాకు రాజకీయ అండదండలు సమకూర్చే విషయం ప్రభుత్వ పరిశీలనలో వున్నట్టు రాజ్యసభలో విదేశాంగ మంత్రి శ్రీ చాగ్లా నేడు వెల్లడించారు

టిబెట్టు విషయంలో రాజీయంగా భారత ప్రభుత్వ తోడ్పాటును కోరుతూ దలైలామా చేసిన విజ్ఞప్తిని భారత ప్రభుత్వం జాగ్రత్తగా పరిశీలిస్తున్నదని విదేశాంగమంత్రి శ్రీ చాగ్లా నేడు రాజ్యసభలో చెప్పారు.

రాజకీయ రంగంలో టిబెట్టు వ్యవహారాన్ని సమస్యగా పరిష్కరించడంపై అర్థవంతమైన అనుసరిస్తున్న విధానాన్నుండి తీవ్రంగా వైదొలగడమే, దీనిని బహు జాగ్రత్తగా పరిశీలించవలసివుంటుంది అని శ్రీ చాగ్లా అన్నారు.

శ్రీ హెచ్. సి. మహదేవ అడిగిన అనుబంధ ప్రశ్నకు శ్రీ చాగ్లా సమాధానమిస్తూ టిబెట్టులో మనహక్కుల ఉల్లంఘనలు జరిగినవని అంటిస్తూ ప్రభుత్వం చేసిన ప్రకటనను పునరుద్ఘాటించారు.

"ఇతర దేశాల అంతరంగిక వ్యవహారాలలో మనం జోక్యం కల్పించుకోరాదని మనం విశ్వసిస్తాం. అలానే మన అంతరంగిక వ్యవహారాల్లో ఇతరుల జోక్యానికి అనుమతిస్తాం. కానీ మానవ హక్కులు కాలరాయబడుతున్నప్పుడు భారత దేశం తప్పనిసరిగా ఐ. రా. స. లో నిరసన తెలుపుతుంది" అని శ్రీ చాగ్లా అన్నారు.

పనినిబట్టి సినిమా థియేటర్ వర్కర్ల వేతనాలకై విజ్ఞప్తి

శాస్త్రిప్రథమసమస్తుతీర్మానం

హైదరాబాద్, జూన్ 12

పని భారాన్నిబట్టి సినిమా థియేటర్ల పని వారికి సరియైన వేతనాలను నిర్ణయించాలని యిక్కడ జరిగిన రాష్ట్ర సినీథియేటర్ల పని వారల సభ ప్రభుత్వ సమక్షం కోరింది.

రోజూ థియేటర్లలో ప్రదర్శించే ఆటల సంఖ్యనుబట్టి వేతనాలు నిర్ణయించాలని కోరింది.

ప్రస్తుతం అమలులో వున్న కనీస వేతనాలను పునర్వ్యవస్థీకరించాలని ప్రభుత్వాన్ని కోరింది.

సంవత్సరంలో కొన్ని నెలవు దినాల్లో అయినా, థియేటరుపూర్తిగా మూసివేసే విధంగా సెలవును ప్రకటించాలని మరో తీర్మానంలో ప్రభుత్వాన్ని అభ్యర్థించింది.

కార్మిక వివాదాలు త్వరితగతిగా పరిష్కారము గావటానికి వీలుగా రాష్ట్ర హైకోర్టులో ప్రత్యేక లేబర్ బెంచిని ఏర్పాటు చేయాలని ఇంకొక తీర్మానంలో కోరింది.

మే 1, వ తేదీని వేతనంతో సెలవు దినంగా ప్రకటించిన కేరళ, మద్రాసు, బెంగాల్, బిహార్ ప్రభుత్వాలను సభ్యులు అభినందించింది. ఇటువంటి నిర్ణయాన్ని చేయవలసిందిగా ఆంధ్ర ప్రభుత్వాన్ని కోరింది.

యు. పి. ఉద్యోగుల సమ్మె వైఫల్యం

లక్నో, జూన్ 13

నిరవధిక సమ్మెకు ఉత్తర ప్రదేశ్ రాష్ట్ర ఉద్యోగుల సంయుక్త కార్యాచరణ సమితి యిచ్చిన పిలుపు రాజధానిలో జనజీవనం కాలేదని పి. టి. ఐ పత్రికా తెల్పింది.

సచివాలయంలోని నాలుగవతరగతి ఉద్యోగులంతా పనిలోకి హాజరయ్యారు. మూడో తరగతి ఉద్యోగులు సెలవులు పెట్టారు.

మీరట్ కార్యాలయాల ఉద్యోగులు మామూలుగా పనిలో ప్రవేశించారు. బస్సులు మామూలుగానే తిరుగుతున్నాయి.

గుల్బర్గా, జూన్ 13

గుల్బర్గాజిల్లా హెడ్‌క్వార్టర్ లో 14,200 ఉద్యోగులు చేపట్టిన సమ్మెపాయింట్ పోస్టేజీ స్టాంపులు అమ్మకాలు నిలిపివేసినట్లు పోలీసులకు ఫిర్యాదు చేశారు.

రాజమండ్రి ప్రెస్ వర్కర్ల సమ్మె

రాజమండ్రి, జూన్

విశాఖపట్నంలోని రీజనల్ లేబర్ కమిషన్ ముందు యజమానులు, కార్మికుల ప్రతినిధులు మధ్య కుదిరిన ఒప్పందాన్ని అమలుజరపటానికి నిరాకరించి, కార్మికులపై ఆగ్రహదర్శనాలు పాల్పడుతున్న యజమానుల చర్యలకు ఆనమ్మతిగా రాజమండ్రిలోని ప్రెస్‌కార్మికులు నిరవధికసమ్మె ప్రారంభించారు.

కార్మికుల ప్రధానకోర్కెలు యివి:

1. దత్తా బైండింగ్ వర్క్స్‌షాప్‌లో పని నుంచి తీసివేసిన శ్రీ బోతరాజును తిరిగి యజమానులు పనిలో చేర్చుకోవాలి

2. లాకౌట్ ప్రకటించిన రోజులకు కార్మికులకు వేతనాలు చెల్లించాలి.

3. రద్దుచేసిన "విశ్రాంతివాలాన్ని" తిరిగి పునరుద్ధరించాలి.

దురాక్రమణ నిరోధానికి సోవియట్ కృతనిశ్చయం

మాస్కో ప్రకటన ప్రాధాన్యంపై ప్రావదా స్పష్టీకరణ

మాస్కో, జూన్ 13

"దురాక్రమణ పరిణామాలను నిర్మూలించడానికి, పోరాట విరమణ శ్రేణులు ఆవలివైపుకు ఇజ్రాయిల్ బలగాలను ఉపసంహరింపచేసేందుకు అరబ్ దేశాలకు సోవియట్ అందించే మహత్తర సహాయాన్ని ఇది స్పష్టం చేస్తుంది." అని సోవియట్ కమ్యూనిస్టు పార్టీ పత్రికా ప్రావదా, సోవియట్ తదితర తూర్పు యూరప్ రాజ్యాధి నేతల ఇటీవల చేసిన సంయుక్త ప్రకటనపై వ్యాఖ్యానిస్తూ స్పష్టం చేసింది.

"ఇజ్రాయిల్ నిస్సహాయతో చెలగాట మాడుతున్నది. ఇజ్రాయిల్ పాలకుల దురాశా, రాజకీయ దూరదృష్టి లోపించడం, చివరకు కడుముట్టిన రాజకీయ నరిలేకలను ప్రతిఘటించడం ఆశ్చర్యం గొలుపుతున్నది. దురాక్రమణవాదం పరిస్థితి పూలాడాడు. ఇజ్రాయిల్ నేడు ప్రపంచంలో రాజకీయంగా ఏకాకి అయినదిగా మిగిలిన్నదనిపిస్తోంది" అని ఈ వ్యాసం పేర్కొన్నది.

సోవియట్ ప్రధానితో భారత రాయబారి భేటీ

సోవియట్‌లోని భారత రాయబారి శ్రీ కేవల్ సింగ్ నిన్న మాస్కోలో సోవియట్ ప్రధాని కోసిగిన్‌ను కలుసుకొని మధ్య ప్రాచ్యంలో పరిణామాలపై భారత ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధి రాసిన లేఖను అందజేశారని పి. టి. ఐ. పత్రికా తెలుపుతున్నారు. దీనికి సమాధానమూ 45 నిముషాల పాటు సోవియట్ పరిణామాలపై చర్చించారు.

పశ్చిమాసియాలో సంపూర్ణ ప్రాధాన్యమైన నాటి నుండి శ్రీమతి ఇందిరాగాంధి కోసిగిన్ లు ఈ పరిస్థితులపై ఎప్పటికప్పుడు ఒకరి అభిప్రాయాలను మరొకరు తెలుసుకొంటున్నారు.

నాజర్‌తో టిటో ప్రతినిధి భేటీ

యుగోస్లావియా అధ్యక్షులు టిటో ప్రత్యేక ప్రతినిధి కొకాహోవిచ్ మొన్న నాజర్‌ను కలుసుకొని సంప్రదించారు. టిటో ఎంపిన ప్రత్యేక సందేశాన్ని ఆయన నాజర్‌కు అందజేసినట్టు బాగ్దాదునుండి వస్తున్నది.

సోవియట్ రాయబారి సిమ్యోనోవ్ కూడా నిన్న నాజర్‌ను కలుసుకొని సంప్రదించారు.

అరబ్ దేశాలకు చైనా మద్దతు

హాంగ్‌కాంగ్, జూన్ 13

అరబ్ దేశాలకు చైనా మద్దతును గురించి విదేశాంగ మంత్రి చెన్ యీ నిన్న రాత్రి పునరుద్ఘాటించారు. అరబ్ దేశాలను లొంగదీసుకుని భయకర సంయోగంలో పోరాట విరమణకు అమెరికా చేసిన విజ్ఞప్తి అంతర్గతమని ఆయన అన్నారు.

నేపాల్ రాయబారికి ఇచ్చిన విందు సందర్భంగా చెన్ యీ మాట్లాడుతూ అమెరికా సామ్రాజ్యవాదులు అరబ్ ప్రజలపైకి ఆగర్భశత్రువు అన్నారు.

అమెరికా యత్నం

వాషింగ్టన్, జూన్ 13

ఇజ్రాయిల్ బలగాలు దురాక్రమణ చేసిన అరబ్ ప్రాంతాల భవిష్యత్తు గురించి అమెరికా ఎటువంటి ఏమిటో స్పష్టంగా చెప్పడానికి అమెరికా అధ్యక్షులు జాన్సన్ నిరాకరించారు.

అమెరికా అధ్యక్ష భవనం ప్రతినిధి జార్జ్ క్రిస్టియన్ నిన్న పత్రికలవారితో మాట్లాడుతూ మధ్య ప్రాచ్యంలో దేశాల స్వాతంత్ర్య పరిరక్షణకే అమెరికా దీనిపోరాడ చేసిందంటూ మే 23 వ తేదీన జాన్సన్ చేసిన ప్రకటనకే ఎలాంటి సవ్యాయం వర్తించాలి. ఈ ప్రకటన అర్థమేమిటో వివరించ నిరాకరించారు.

ఈ ప్రకటన ఇజ్రాయిల్ ఆక్రమించిన అరబ్ భూభాగాలకు సైతం వర్తిస్తుందా అన్న ప్రశ్నకు సూటిగా సమాధానం చెప్పడానికి నిరాకరించారు. బదాస పట్టిస్తున్న విషయాలపై తమ విధాన ప్రకటనలు చేయడానికి సిద్ధంగా లేమన్నారు.

ఇజ్రాయిల్ ప్రధాని ప్రగల్భాలు

టెల్‌అవీవ్, జూన్ 13

పశ్చిమాసియాలో ఇటీవల జరిగిన యుద్ధానికి పూర్వంవున్న పరిస్థితికి వెళ్ళడానికి ఇజ్రాయిల్ అంగీకరించదని, ఈ ప్రాతిపదికపై అరబ్ దేశాలు ఇజ్రాయిల్‌తో శాంతి కుదుర్చుకోవాలని ప్రధాని లెవీ ఎష్కోల్ నేడు పార్లమెంటులో ప్రకటించారు.

"అరబ్ దేశాలతో సహజ సంప్రదింపులకు దారితీయగల్గిన కొత్త పరిస్థితి ఇప్పుడు ఏర్పడింది." అని ఆయన అన్నారు.

"ప్రపంచంలోని వేర దేశాలు నేనొక విషయం చెప్పవలసివస్తే. వారంరోజుల కిందటున్న పరిస్థితికి తిరిగి వెళ్ళడానికి ఇజ్రాయిల్ అంగీకరించదు. ఈ విషయంలో ఎలాంటి భ్రమలు పెట్టుకోకండి.

"మాకు ప్రాణప్రదమైన ప్రయోజనాలను సుస్థిరం చేయడానే హక్కు మాకు వున్నది. ఆ ప్రయోజనాలను ఎలా భద్రపర్చుకోవాలో మేమే నిర్ణయించుకోవలసింది మేమే" అని ఇజ్రాయిల్ ప్రధాని అన్నారు.

ఇజ్రాయిల్‌కు తమకి సెలవాయంటూ అరబ్ దేశాలు చేస్తూ వచ్చిన బెదిరింపుల విషయంలో బదాస ఏమీ పట్టించుకోలేదని ఆయన విమర్శించారు.

జెరుసలెం ఏకీకరణ

ఇజ్రాయిల్ అధికారుల చర్యలు

జెరుసలెం, జూన్ 12

జెరుసలెం నగరాన్ని జోర్డాన్ అరబ్ భాగంగానూ, ఇజ్రాయిల్ భాగంగానూ చేయడమే 19 సంవత్సరాల క్రితం నిర్మించబడిన పెద్ద కాంక్రీట్ గోడను ఇజ్రాయిల్ యింజనీర్లు యీ రోజు తైనమైట్లు పేల్చి కూల్చి వేశారు.

జోర్డాన్‌కు ఇజ్రాయిల్ సైన్యాలకు మధ్య గత వారం జరిగిన పోరాటంలో, ఇజ్రాయిల్, నగరంలోని యీ భాగాన్ని ఆక్రమించుకున్న విషయం నాకు తెలిసింది.

నగరం తెలుపు భాగాలను కలిపి కోడ్లను ఇజ్రాయిల్ అధికారులు పరస్పరమే చేస్తున్నారు.

ఇజ్రాయిల్‌తో పోలెండు దౌత్య సంబంధం రద్దు

వార్సా, జూన్ 13

పోలెండ్ ఇజ్రాయిల్‌తో దౌత్య సంబంధాలు తెగతెంపుకున్నదని ఇజ్రాయిల్ వర్గాలవారు నిన్న ఇక్కడ చెప్పారు

హంగరీ ఇజ్రాయిల్‌తో దౌత్యసంబంధాలను తెగతెంపుకున్నదని హంగరీ వార్తా సంస్థ నిన్న బుడాపెస్టులో ప్రకటించింది.

గత శనివారం హంగరీ ప్రభుత్వం చేసిన హెచ్చరికను ఇజ్రాయిల్ ఖాతరు చేయనందున ఇజ్రాయిల్‌తో దౌత్య సంబంధాలు తెగతెంపుకొనవలసి వస్తుందని హంగరీ నిన్న ప్రకటించింది. హంగరీ ప్రభుత్వం నిన్న బుడాపెస్టులో ఇజ్రాయిల్ దౌత్య ప్రతినిధికి అందజేసిన పత్రంలో స్పష్టం చేసింది

అక్రమిత ప్రాంతాలనుండి ఇజ్రాయిల్ తన సైనిక బలగాలను వెంటనే ఉపసంహరించుకోవాలని లేనిపక్షంలో తీవ్రమైన పరిణామాలను ఎదుర్కోవలసివస్తుందని హంగరీ ప్రభుత్వం మరొక హెచ్చరిక ఇజ్రాయిల్‌కు హెచ్చరించింది.

కైరో, జూన్ 12

పైలా మూడు విమానాలలో నిండి ఎండిన మందులు, సామాగ్రి అయిదారు కైరోకు చేరినట్లు పి. టి. ఐ. పత్రికా తెల్పింది. ఈ సరఫరా పూర్తయిందని నవదైనా వార్తా సంస్థ ప్రకటించింది.

ఘాటైన చైనా నిరసన

పెకింగ్‌లోని రాయబార కార్యాలయ ఉద్యోగిపై ఆరోపణ

హాంకాంగ్, జూన్ 12

పెకింగ్‌లోవున్న భారత రాయబార కార్యాలయ ఆధికారి శ్రీ కె. రఘుమోహన్ గూఢచారి అని నిందిస్తూ ఆయనను, దౌత్య ప్రతినిధికి యోగ్యమైన ప్రతిపత్తి లేనివాడని చైనాయే తెలిపింది.

పెకింగ్‌లోని రాయబార కార్యాలయ ఆధికారి శ్రీ ఆర్. కె. నమీలు చైనా విదేశాంగ శాఖ ఒక నిరసన పత్రం అందజేయగా రాయబార కార్యాలయానికి చెందిన కొంతమంది సభ్యులు గూఢచారి కార్యకలాపాలు జరుపుతున్నారని ఆరోపించింది.

న్యాయమైన ప్రకారం అతని నేరాలపై చైనా న్యాయస్థానాలు తగు తీర్పులు యిచ్చేవరకు అతన్ని పనులు చేయకుండా చూడాలని తెలియచేశారు. ఈ సరఫరా పత్రం పూర్తయిందని నవదైనా వార్తా సంస్థ ప్రకటించింది.

ఐ. రా. స అసెంబ్లీ ప్రత్యేక సభ

ఐ. రా. స, జూన్ 13

మధ్య ప్రాచ్య వ్యవహారం ఐ. రా. స సర్వ ప్రతినిధి సభ ప్రత్యేక సమావేశం జరిపించడానికి సోవియట్ యూనియన్ తీవ్రంగా ప్రయత్నిస్తున్నది.

ప్రత్యేక సమావేశం జరపాలన్న సోవియట్ ప్రతిపాదనను సమితిలోని మెజారిటీ దేశాలు ఆమోదిస్తాయని తెలుస్తున్నది.

ప్రావదా పత్రిక త్రోలో పత్రికా పంపిన వ్యాఖ్యాన్ని ఆ పత్రిక ప్రకటించింది.

దలైలామా సమ్మెకు నూనె, సహజ వాయువు ఉద్యోగుల తీర్మానం

బరోడా, జూన్ 13

రెండు మాసాలలోపుగా తమ వేతనాలను పెంపుదల చేయకపోతే దేశవ్యాపితంగా తాము సమ్మె చేయడానికి సిద్ధంగా వున్నామని నూనె, సహజవాయువు కమిషన్‌కు చెందిన ఉద్యోగుల సమావేశ నేడిక్కడ తీర్మానించింది.

జూన్ 24 నుండి ఎ. పి. టి. యు. సి. కార్యవర్గ సమావేశం

చర్చనీయాంశాల గురించి ప్రధాన కార్యదర్శి వివరణ

హైదరాబాద్, జూన్ 13

ఆంధ్రప్రదేశ్ ట్రేడ్ యూనియన్ కాంగ్రెస్ కార్యనిర్వాహక వర్గసమావేశం ఈ నెల 24,25,26 తేదీల్లో హైదరాబాద్‌లో జరుగుతుందని ప్రధాన కార్యదర్శి శ్రీ సత్యన్నారాయణరెడ్డి ప్రకటించారు

రాష్ట్రంలో నెలకొన్న గురించి మైనారిటీలు, ట్యాక్సులేషన్ పద్ధతి ద్వారా ట్రేడ్ యూనియన్‌ల గుర్తింపు విషయమై కార్మిక స్థాయి సంఘం చేసిన నిర్ణయాల గురించి ఈ సమావేశం పరిశీలిస్తుందని అన్నారు.

శ్రీ కె.యస్.నరసింహం మృతి కారణంగా ఎ. పి. టి. యు. సి. అధ్యక్ష స్థానానికి ఏర్పడిన ఖాళీ భర్తీచేసే విషయంతోపాటు మరికొన్ని ముఖ్య నిర్మాణ సమస్యల గురించి కార్యవర్గం చర్చలు జరుపుతుంది.

ప్రభుత్వ రిజిస్ట్రేషనులు విధానం, పేకమిషన్ సిఫారసులను తయారుచేయడంలో జరుగుతున్న కాలాన్నారం, ఇంజనీరింగ్; రసాయనాలు, ఎరువులు, పంచదార తదితర పరిశ్రమల్లో వేజ్‌బోర్డు సిఫారసులను అమలు చేయకుండా, యజమానులు అలక్ష్యం జరుపుతున్నవే ఆరోపణ, వస్త్ర కార్మిక వ్యతిరేక చర్యల గురించి కార్యవర్గం సమగ్రంగా చర్చ జరుపుతుంది.

శ్రీ కె.యస్. నరసింహం కుటుంబానికి సంతాపం తెలిపి సమాధానం చేసేందుకు, ప్రత్యేక కమిటీని ఏర్పరచే విషయం గురించి కూడా కార్యవర్గం పరిశీలిస్తుందన్నారు.

ఎ. పి. టి. యు. సి. అనుబంధ సంఘాలలో సాగుతున్న విచ్ఛిన్నకర చర్యలు, ఎ. పి. టి. యు. సి. ఎ. ఐ. టి. యు. సి. నాయకత్వంపై కొందరు సాగిస్తున్న నిందా ప్రచారం గురించికూడా కార్యవర్గం చర్చించుతుందని తెలిపారు.

ఆర్. టి. సి. ఉద్యోగుల సమ్మె - దాని పరిణామం గురించికూడా కార్యవర్గం చర్చించుతుంది.

ట్రేడ్ యూనియన్ ఉద్యమానికి గ్రామీణ పనులకు ఎదురవుతున్న ప్రధాన సమస్యలన్నింటిపైనా ఎ. పి. టి. యు. సి పైచిరి నిర్ధారణ చేసే సమావేశానికి కార్యవర్గ సభ్యులంతా రావాలని కోరారు.

కార్మిక శాఖను పునర్వ్యవస్థీకరించే విషయమై కార్మికమంత్రి శ్రీ కొండా లక్ష్మణ్ చేసిన ప్రకటన గురించి శ్రీ సత్యనారాయణ రెడ్డి ఎత్తిచూపించి, ఏ ప్రాతిపదికపై ఈ పునర్వ్యవస్థీకరణ జరపాలని ప్రభుత్వం భావిస్తున్నదో తమకు తెలియజేయాలనీ, ఏమైనా, ట్రేడ్ యూనియన్‌ల ప్రతినిధులతో సంప్రదించి మీదటే ప్రభుత్వం ఈ విషయమై నిర్ణయం చేయాలని అన్నారు.

ప్రస్తుతం కార్మికశాఖ పూర్తిస్థాయిలో వుంది. ఈ పరిస్థితి అంతం కావాలని కోరారు కొంతమందికి ప్రమోషనులేక కొత్త ఉద్యోగాలను సృష్టించే దృష్టితోగాక, కార్మిక ప్రయోజనాల కనుగుణంగా పునర్వ్యవస్థీకరణ జరగాలని అన్నారు.



ప్రధాన మంత్రి

కరువు సహాయనిధికి విరాళ మివ్వండి

మందులు, దుస్తులు, టిన్నులలో నిలవచేసిన ఆహార పదార్థాలు మున్నగు వాటిని విరాళంగా ఇచ్చినట్లయితే అవి గమ్యస్థానానికి ఉచితంగా విమానంలో రవాణా చేయబడుతాయి.

ఇందుకు సంబంధించిన పూర్తి వివరాలను రాష్ట్రాల రాజధాని నగరాలలోని ఇండియన్ ఏర్‌లైన్స్ ఆఫీసులలో తెలుసుకోవచ్చు. తపాలా, రైల్వే ఆదాయపుపన్ను, కస్టమ్సు విషయాలలో రియాయతీలుకూడా వుంటాయి.

ప్రధాన మంత్రి కరువు సహాయక క్యాబినెట్ సెక్రటేరియట్, రాష్ట్రపతి భవన్, న్యూఢిల్లీ.

విశాలాంధ్ర

తీవ్రమౌతున్న సంక్షోభం

కాంగ్రెసు ప్రభుత్వ విధానాల ఫలితంగా ఏర్పడిన తీవ్ర ఆర్థిక సంక్షోభం నానాటి తీవ్రమౌతున్నది. ప్రభుత్వం తలపెట్టిన ప్రతి పథకం, తీసుకొంటున్న ప్రతి చర్య ఈ సంక్షోభాన్ని మరింత తీవ్రం చేస్తున్నది.

నాలుగో ప్రణాళిక రూపురేఖలే యిప్పటికి వెల్లడి కాలేదు. ఇదిగో అదిగో అంటూ రెండేండ్లు గడిపారు. ఇప్పుడు అశోక్ మెహతా మరో మూడు నెలలు ఆగాలంటున్నారు. వర్షాలు ఎలా కురుస్తాయో, పంటలు ఎలా పండుతాయో చూసి గాని నాలుగో ప్రణాళికను స్థిరపరచరట.

కాని అసలు విషయం అది కాదు. వర్షాలకొరకు గాక అమెరికా ప్రభుత్వ దయాదాక్షిణ్యాలు ఎలా ప్రసరిస్తాయో అని ప్రభుత్వవర్గాల వారు వేచిఉంటున్నారు.

ఆ సంగతి లోక్‌సభలో వెల్లడైంది.

పశ్చిమాసియా సంక్షోభంలో భారత ప్రభుత్వం తీసుకున్న వైఖరి అమెరికాకు సద్దలేదు. దాంతో మేనెలలో బట్వాడా కావలసిన 15 లక్షల టన్నుల ధాన్యాన్ని జాన్సన్ ఇప్పటికీ విడుదల చేయలేదు.

అసలు ఈ ధాన్యం వస్తుందా మొత్తం ఆగిపోతుందా అని లోక్‌సభలో కొందరు ప్రశ్నించారు.

"అమెరికా అంతమారీ ఆమాను షంగా ప్రవర్తిస్తుందని నేననుకోను" అని ఆహారమంత్రి జగ్‌జీవన్‌రాం సమాధానం చెప్పారు. ఆర్థిక మంత్రి శ్రీ దేశాయి ఇంకొక అడుగు ముందుకువెళ్ళి "అసలలాంటి సందేహాలు వెలిబుచ్చితే వచ్చే ధాన్యం కాస్తా రాకపోవచ్చు గనుక ఈ సమస్యపై మౌనం పాటించటం మంచి"దన్నారు.

ఎంత అవమానకరం!

సర్వం సహాధికార ప్రతిపత్తి గల భారత పార్లమెంటు సభ్యులు, అమెరికా ఆహార ధాన్యాలను పంపుతుందా లేదా అని ప్రశ్నించటానికి కూడా వీలులేదు. అమెరికా ప్రభుత్వపు పలుకుకు ఎక్కడ ఆగ్రహం వస్తుందో నని మౌనం వహించాలట.

కాంగ్రెసు హయాంలో మన సర్వం సహాధికారానికి, దేశ ఆత్మగౌరవానికి పట్టిన దుస్థితి ఇది.

ఇంతకు తేలేదేమంటే భారత ప్రభుత్వం ఎదురు చూస్తున్నది వర్షాలకోసం కాదు. అమెరికా కటాక్ష వీక్షణాలకోసం.

ఈ లోగా ప్రభుత్వం కొత్త పన్నులు విధిస్తున్నది. తేయాకు ధర కిలోగ్రాముకు నాలుగు పైసలకు పెంచుతూ కేంద్ర ప్రభుత్వం ఒక బిల్లును ప్రవేశ పెట్టింది. ఈ ఏటి బడ్జెట్‌లో ప్రతిపాదించబడిన పన్నులుగాక, అదనంగా పన్నుల భారం తప్పదంటూ ప్రణాళికా మంత్రి శ్రీ మెహతా ప్రకటిస్తున్నారు.

సూయజ్ కాలువ మూసివేత ఫలితంగా, ఆహారధాన్యాల రవాణా అలస్య మౌతున్నందున రాష్ట్రాలకు కేంద్రం యిచ్చే ధాన్యం సబ్సిడీలో కోత తప్పదని ఆహార మంత్రి జగ్‌జీవన్‌రాం అంటున్నాడు.

ఈ విధానాల ఫలితంగా, జీవితావసర వస్తువుల ధరలు రోజు రోజుకూ పెరుగుతున్నాయి. ఈ పెరుగుదల రెట్టింపుగా కరువు భత్యాన్ని పెంచటానికి మాత్రం కేంద్రం వెనుకాడుతున్నది.

కేంద్ర ప్రభుత్వోద్యోగులకు రాష్ట్ర ప్రభుత్వోద్యోగులకు కరువు భత్యం లో వ్యత్యాసం ఉండరాదంటూ గడ్గిల్ అధ్యక్షతన నియమించిన కమిటీ నివేదికను కేంద్రం ఇప్పటికీ ఆమోదించలేదు. ఈ విషయంలో రాష్ట్ర ప్రభుత్వాల అభిప్రాయాలు తెలుసుకోవాలంటూ జాప్యం చేస్తున్నది.

నిజానికి ఈ కమిషన్ నివేదిక నైతికంగా తప్పనిసరి అమలు జరపటానికి కాంగ్రెసేతర ప్రజాతంత్ర ప్రభుత్వాలు ముందుకు సాగుతున్నాయి. ఏది ఏమైనా అదనపు సహాయం చేసేదిలేదంటూ కేంద్ర ప్రభుత్వం ఈ చర్యలను నిరోధిస్తున్నది. రాష్ట్ర ప్రభుత్వాలు తమకుతాము అదనపు పన్నులు విధించకపోతే అందుకు ప్రతిగా కేంద్రమే అదనపు పన్నులు విధించటమో, ప్రణాళికలో కోత పెట్టటమో ఏదో చేయవలసి ఉంటుందనే బెదిరింపు శ్రీ మెహతా ప్రకటనలో కనిపిస్తున్నది.

అమెరికా షరతులన్నిటినీ అమోదిస్తూ, అమెరికాకు కష్టం కలిగించే మాటలను నైతం పలకక మౌనం వహిస్తూ, రెండో వైపున కాంగ్రెసేతర రాష్ట్ర మంత్రివర్గాల కార్యక్రమాలపై ఆంక్షలు, నిషేధాలు, ఆటంకాలు కల్పిస్తూ ప్రజలపై అదనపు పన్నులను విధిస్తూ, రోజు రోజుకు గడపాలని కేంద్ర ప్రభుత్వం భావిస్తున్నది.

ఇవే విధానాలు కొనసాగితే అందుకు ప్రజాతంత్ర శక్తుల తీవ్ర ప్రతిఘటన తప్పదు. కేంద్రానికి రాష్ట్రాలు, మంత్రివర్గాలకూ, ముఖ్యంగా కాంగ్రెసేతర మంత్రివర్గాలకు మధ్య తీవ్ర ఘర్షణా అనివార్యం.

బిజూపట్నాయక్‌పై దర్యాప్తుకు జస్టిస్ నియామకం

ఒరిస్సా ప్రభుత్వానికి కేంద్రం సూచన

న్యూఢిల్లీ, జూన్ 12

బిజూపట్నాయక్ తదితర ఒరిస్సా మంత్రులపై అవినీతి అరోపణలను విచారించడానికి ఫిఫ్త్ హైకోర్టు న్యాయమూర్తి శ్రీ హెచ్. ఆర్. ఖన్నాను నియమించాలని కేంద్ర ప్రభుత్వం ఒరిస్సా ప్రభుత్వానికి సూచించినట్లు తెలుస్తున్నది.

ఏక సభ్య కమిషన్ ఏర్పాటును ఒక న్యాయమూర్తి చేయటం హర్షించవలసిందిగా ఒరిస్సా ప్రభుత్వం ఇటీవల కేంద్ర ప్రభుత్వాన్ని కోరింది.

పట్నాయక్ వేడికోలు

తన్నపై వచ్చిన ఆరోపణలు విచారించడానికి కేంద్ర ప్రభుత్వమే ఒక విచారణ సంఘాన్ని నియమించాలని కోరుతూ ఒరిస్సా ముఖ్యమంత్రి శ్రీ పట్నాయక్ కేంద్ర హోమ్ మంత్రికి ఒక లేఖ వ్రాశారు.

తనపై వచ్చిన ఆరోపణల విచారించడానికి రాష్ట్ర ప్రభుత్వం విచారణ సంఘాన్ని ఏర్పాటు చేస్తే తనకు న్యాయం జరుగదని ఆయన తన లేఖలో వెల్లడించారు.

రోడ్డు రవాణా జాతీయకరణను ఎల్ ప్రయం చేసేందుకు రోడ్డు రవాణా సంస్థలు రవాణా మంత్రి కార్యకలాపాలను స్థగిత చేశాయి.

ఆక్రమిత ప్రాంతాల్లో ఇజ్రాయిల్ ఘాతుకాలు

యెరూసలెం, జూన్ 13

ఇజ్రాయిల్ సైనిక బలగాలు తాము ఆక్రమించిన అరబ్ ప్రాంతాలలో మారణకాండ కృత్యాలకు ఒడిగడుతున్నాయి. ఈ ప్రాంతాల్లో కర్ఫ్యూ విధించటం చేయడానికంటూ కొన్నివర్గాలు గైకొన్నాయి.

ఈ నిర్బంధాల ఆనంతరం జెరూసలెంలో చిక్కుకుపోయిన 80 మంది జోర్డాన్ పౌరులను ఇజ్రాయిల్ బలగాలు నిన్న ఎత్తుకెళ్ళాయి.

జోర్డాన్ సైనికులు ప్రాణరక్షణకోసం గత మంగళవారం శాంతియుతంగా నుయ్యి లోపలికి దూకి దాగుకున్నారు. వారిని జోర్డాన్ మీదుగా ఈ ప్రాంతాన్ని ఇజ్రాయిల్ గత శుక్రవారం జరిపిన మారణకాండలోనే ఎత్తుకెళ్ళినట్లు సమాచారం.

సిరియాలో ఇజ్రాయిల్ వైమానిక దాడులు

ఐ. టి. న జూన్ 13

పోరాట విరమణ జరిగిన రోజు గ్రీనిచ్ కాలమానం ప్రకారం రాత్రి 7.30 గంటలకు ఇజ్రాయిల్ వైమానిక దళాలు సిరియాలోని రాపిడ్ ప్రాంతంలో దిగాయని, ఐ. టి. న. విలేకరి బృందం కమాండర్ అబ్జర్ భద్రత సంస్థకు ఎనిమిది నివేదికలలో తెలిపాయి.

ఈ పోరాట విరమణ గ్రీనిచ్ కాలమాన ప్రకారం అర్ధరాత్రి 4.30 గంటలకు జరిగింది. ఈ దాడులు పోరాట విరమణ సమయానికి అక్కడ ఉన్నాయో అ సమ్మతనే అక్కడికి చేరాయో తాను నిస్సష్టంగా చెప్పజాలనని అబ్జర్ తెలిపాడు.

అయితే పోరాట విరమణానంతరం రాపిడ్ ప్రాంతంలో ఇజ్రాయిల్ దాడులు సంభవించాయని అన్నారు. జనరల్ బుల్ నివేదికను నిన్నరాత్రి ఇక్కడ ప్రకటించారు.

ఆంగ్లో - అమెరికన్ దుష్ట పాత్రకు కలకత్తాలో నిరసన

కలకత్తా, జూన్ 12

ఐక్య అరబ్ రిపబ్లిక్‌పై ఇజ్రాయిల్ దురాక్రమణలో ఆంగ్లో-అమెరికన్ నాయకులు అండిస్తూ నేడిక్కడ బ్రిటిష్, అమెరికన్ కాన్సులేట్ కార్యాలయాల ముందు 500 మంది ప్రజలు నిరసన ప్రదర్శన జరిగాయి. ఈ ప్రదర్శకులను పోలీసులు కమ్యూనిస్టుపార్టీ ఏర్పాటుచేసింది.

500 మంది సైనికులు నికోసియా రాక

నికోసియా, జూన్ 13

గాజా ప్రాంతం నుండి ఉపసంహరించిన ఐ. టి. న బలగంలోని 5 వందల మంది సైనికులు నిన్న ఇక్కడికి చేరారు.

వీరితో 200 మంది భారతీయులు 300 మంది యుగోస్లావియా వారలు వస్తారు. వీరిని యుగోస్లావియా నౌక ఇక్కడికి చేర్చింది. భారతీయ సైనికులు తాత్కాలికంగా నికోసియా కేంద్రంలో వుంటారు.

సామ్రాజ్యవాద నిర్మూలనకు అరబ్ ప్రజల దీక్ష

కైరో, జూన్ 12

పశ్చిమాసియాలో ఇజ్రాయిల్, ఆంగ్లో-అమెరికన్ దురాక్రమణను ఆ దురాక్రమణ దుష్ఫలితాలను తుడిచి పెడ్డానికి అరబ్ దేశాలు చేపటవలసిన సంయుక్త కార్యాచరణను రూపొందించడానికి ఐక్య అరబ్ రిపబ్లిక్ మంత్రివర్గ అసాధారణ సమావేశం నేడిక్కడ జరిగింది.

భద్రతా సమితిలో బ్రిటన్, అమెరికాలు అవలంబిస్తున్న వైఖరిని గురించి కూడా ఈ సమావేశంలో చర్చించారు.

సామ్రాజ్యవాద దురాక్రమణ శక్తులకు వ్యతిరేకంగా దీర్ఘకాల పోరాటం సాగించాలన్న విషయం అరబ్ ప్రజలు గుర్తించాలని, అందుకు అనుగుణంగా అన్ని రంగాల లోనూ ఉత్పత్తిని పెంచాలని మంత్రివర్గం ఉద్ఘాటించినట్లు సమావేశంలో నిర్ణయించినట్లు ఒక అధికార ప్రతిని విడుదల చేశారు.

ఈ అసాధారణ సమావేశం మధ్యాహ్నం మొదలై కొనసాగింది. అయితే, మధ్యాహ్నం జరిగిన సమావేశం వివరాలు ఇంకా వెల్లడికాలేదు.

అరబ్ దేశాలకు అంతర్జాతీయ రాజకీయ ప్రయోజనం

అరబ్ దేశాలు ప్రస్తుతం తమ అంతర్జాతీయ రాజకీయ ప్రయోజనాన్ని రూపొందించుకొనడంలో నిమగ్నమై వున్నవని బీబీసీ రాయిటర్ విలేకరి తెలియజేస్తున్నారు.

బ్రిటన్, అమెరికాలపట్ల అరబ్ ప్రభుత్వాలలోను, ప్రజలలోను కూడా ద్వేషభావం చాలా బలంగా కొనసాగే పరిస్థితి కన్పిస్తున్నదని ఆ విలేకరి వివరిస్తున్నారు.

సిరియా ప్రభుత్వానికి సాలా సన్నిహితమైన "అల్ బాత్" పత్రిక అరబ్ ప్రజలు తమ దేశాల "ఆంగ్లో-అమెరికన్ ఆస్తులన్నింటినీ ధ్వంసం చేయాలని, ఈ కార్యక్రమంలో మొదటగా బ్రిటిష్ స్థావరాలను, మరి కంపెనీలను దగ్ధం చేయాలని సూచన ఇచ్చింది.

సోవియట్ ప్రతిరేకత కూడదని హెచ్చరిక

సోవియట్ యూనియన్ ఎట్ ప్రతిరేకతను ఎక్కడో చెప్పగలదు జాగ్రత్తను ఎంచ మాంగ పనాన్ని ఒక కంట కనిపెడుతుండాలనికూడా ఆ పత్రిక హెచ్చరించింది.

ఎత్తిమాసియా సంక్షోభంలో ఫ్రాన్స్ ప్రమేయంలేని తటస్థ వైఖరిని అరబ్ రాజకీయ వర్గాలవారు ప్రశంసిస్తున్నారని బీబీసీ లోని రాయిటర్ విలేకరి తెలియజేస్తున్నారు.

ఎత్తిమాసియా సంక్షోభాన్ని పురస్కరించుకొని, అరబ్ దేశాలలో చైనా తన ప్రాబల్యాన్ని పెంచుకొనడానికి ప్రయత్నిస్తున్నదని ఆ విలేకరి తెలియజేస్తున్నారు.

సోవియట్ పట్ల సన్నగిల్లని విశ్వాసం

సోవియట్ ఎట్ అరబ్ ప్రజలలో తాత్కాలికమైన అపోహలు వచ్చినప్పటికీ, అరబ్ దేశాల ప్రజల మిత్రత్వాన్ని సోవియట్ యూనియన్ అన్న విశ్వాసం అంతగా దెబ్బతినలేదని కూడా ఆ విలేకరి వివరిస్తున్నారు.

త్వరలో జరుగనున్న అరబ్ రాజ్యాల శిఖరాగ్ర సభలో అంతర్జాతీయ రాజకీయ వ్యూహాలకు తుదిరూపం యివ్వవచ్చునని తెలుస్తున్నది.

ఇది ఇలా వుండగా యుద్ధం వల్ల కొంతమేర నష్టాలను తక్కువచేసి కొనడానికి ఇప్పుడు అరబ్ ప్రభుత్వాలు కృషి చేస్తున్నాయి.

ఇజ్రాయిల్ ఆక్రమిత ప్రాంతాల నుంచి జోర్డాన్‌లోకి లక్షమంది నిర్వాసితులు వచ్చివున్నారు.

భారత్‌కు నాజర్ జేజేలు

కైరో, జూన్ 13

ప్రస్తుత మధ్య ప్రాచ్య సంక్షోభ సమయంలో ఐ. టి. న లోనూ, తయిట భారత దేశం ఐక్య అరబ్ రిపబ్లిక్ కోసం చేస్తున్న కృషికి నాజర్ తన హార్దిక అభినందనలు తెలిపారు.

భారత రాయబారి శ్రీ అప్పాసంతతో గత రాత్రి నాజర్ గంటన్నరపాటు సమావేశమయారు.

నాజర్ ఆహ్వానంపై ప్రస్తుతం లండన్‌లో వున్న అల్లాహాబాద్ విశ్వవిద్యాలయ వైస్‌ఛాన్సలర్ ఐక్యఅరబ్ రిపబ్లిక్ మాజీ భారత రాయబారి శ్రీ బి. కె. నెహ్రూ సమేతం ఈ సంభాషణలలో పాల్గొన్నారు.

సిరియా లెబనాన్, జోర్డాన్, సుడాన్, ఇరాన్, నాటోలేని మా యేమన్, మొదలైన దేశాలు అరిగిన మోదాలో, రాయబారుల భార్యలు ఇక్కడికివచ్చి రాయబారికి ఒకటి రాష్ట్ర భారతదేశం తీసుకొన్న దృఢమైన వైఖరిని అభినందించారని కృతజ్ఞత తెలిపారు.

"సామ్రాజ్యవాది, యూదు ఎత్తడగాంకార దుష్టులను వ్యతిరేకంగా ఐక్యఅరబ్ రిపబ్లిక్, అరబ్ దేశాల వైఖరికి మద్దతు నమ్మకమూ దృఢమైన వైఖరి తీసుకొన్నందుకు మేము అభినందిస్తున్నాం" అని వారు ఈ లేఖలో తెలిపారు.

పాట్నాలో విద్యుచ్ఛక్తి కార్మికుల సమ్మె

పాట్నా, జూన్ 12

పాట్నా విద్యుచ్ఛక్తి సప్లయ్ కంపెనీలో పనిచేస్తున్న సుమారు 700 మంది కార్మికులు సమ్మె చేస్తున్నందున అన్నిప్రాంతాలు విద్యుత్ సరఫరాకు విఘాతం ఏర్పడటం నేడిక్కడ కాస్త ఇబ్బందికి దారితీసింది. అంతేకాకుండా కలిగిన అందరూ అలసిపోయిన సభలోనుండి ఎవరో ఒక వ్యక్తి "ఈ విద్యుచ్ఛక్తి కంపెనీని జాతీయం చేయాలి" అని కేకవేశారు.

చైనా రాష్ట్రాలలో సంఘర్షణల ఉధృతి

మావో అనుకూల, వ్యతిరేక వర్గాల కొట్లాటల్లో వందలాది మంది మృతి

పెకింగ్, జూన్ 13

చైనా రాష్ట్రాల్లో మావో అనుకూల - వ్యతిరేక వర్గాల మధ్య పోరాటం ఉధృత స్థాయిలో కొనసాగుతున్నదని ఇక్కడ రెడ్ గార్డు గోడ పత్రికలు తెలిపాయి.

ఈ పోరాటంలో రక్తపాతం చాలా ఎక్కువగా వుందని, వందలాదిమంది మృతి చెందుతున్నారని ఈ గోడ పత్రికలు పేర్కొంటున్నవని, సోవియట్ సరిహద్దుకు ఎదురుగా అమూర్ నదివెంబడగల చైనా తూర్పు సరిహద్దు రాష్ట్రం హీలింగ్ కియాంగ్‌లో గతవారం సాంస్కృతిక విప్లవానుయాయులు ప్రజలూ మధ్య ఘర్షణలు చెలరేగి 11 మంది మరణించారని ఈ గోడ పత్రికలు తెలియజేస్తున్నాయి.

కియాంగ్ పట్టణంలో జరిగిన ఘర్షణలలో 11 మంది మరణించారు. 40 మంది తీవ్రంగా గాయపడ్డారు. మరో 150 మందిని అదుపులోకి తీసుకున్నారు.

చిన్న పట్టణంలో సైతం ఘర్షణలు జరిగాయి చిన్న కియాంగ్ పట్టణాలు రెండూ రోజులపాటు సరిహద్దులు మూసివేశారు. ఈ రెండు పట్టణాలు "సోవియట్ రివిజనిస్టులకు వ్యతిరేక పోరాటంలో రెండు నిలువు వెన్నెముకలు"లని ఈ గోడ పత్రికలు పేర్కొన్నాయి.

మావోసేటుంగ్ సర్వాధ్యక్షుడైన తరువాత సంఘర్షణలు కొనసాగుతున్నాయి. ఈ రాష్ట్ర రాజధాని చాంగ్సాలో ఈ నెల 6 వ తేదీన జరిగిన ఘర్షణలో 164 మంది గాయపడ్డారు. తర్వాత రెండు రోజులపాటు ఈ పట్టణంలో భారీ ఎత్తున పోరాటం సాగినట్లు ఈ గోడ పత్రికలు తెలిపాయి.

చెన్ యీ ఆత్మ విమర్శ

టోక్యో, జూన్ 13

మావో సే టుంగ్ భావనలు వ్యతిరేకిస్తున్నందుకు చైనా రెడ్ గార్డులతో తమ విమర్శకు లోనైనట్లు విదేశ వ్యవహార మంత్రి చెన్ యీ ఆత్మ విమర్శ చేసుకున్నారంటూ రెడ్ గార్డు పత్రికలు తెలియజేస్తున్నాయని జపాన్ వార్తాసంస్థ కోయోడో పెకింగ్ విలేకరి నిన్న ఇక్కడికి వస్తున్నారు అంటోంది.

గతవారంలో జరిగినదని చెప్పబడుతున్న ఆత్మ విమర్శ అంటూ ఈ కరపత్రాలు యిచ్చినట్లు ప్రత్యక్షదర్శులు వెల్లడించారు.

ఈ పరిణామం ఉధృతం చాలా ఎమ్-లో అనుకూల వహించాలనీ, సాంస్కృతిక విప్లవ ప్రయోజనంకూడా దెబ్బతీయకూడదనీ లిన్ పియావో, చియాంగ్ చింగ్ లతోసహా పార్టీ నాయకులు ఈ కరపత్రాలు తెలుపుతున్నాయి.

విదేశాంగ మంత్రిత్వ శాఖలో తమ సాంస్కృతిక విప్లవాన్ని అమలు చేసేందుకు ఈ రోజుల్లో చెన్ యీ ఆత్మవిమర్శ చేసుకున్నారు.

ఈ ఆత్మవిమర్శ ద్వారా చెన్ యీ సైద్ధాంతిక పరిజ్ఞానాన్ని పెంచుకోవలసి వస్తోందని వారికి చెప్పారట. రెడ్ గార్డులు సైతం తమ అభిప్రాయాన్ని వ్యక్తపరిచారు.

తాను రెడ్ గార్డు పత్రికలు ప్రజల మధ్య తగ్గు చేశానని ఒక ఆత్మ విమర్శ చేసుకున్నారు. ప్రజా నాయకుడు మావోకు వ్యతిరేకంగా తిట్టిపోస్తున్నారు.

లీ షావ్ చీ జెంగ్ సియావో పింగ్‌లు నాయకత్వం వహించిన బూర్జువా అభివృద్ధి నిరోధక సంస్థలు తాము అనుసరించడం ద్వారా తప్పు చేశామని ఒక ఆత్మ విమర్శ లిన్ పియావో అంగీకరించినట్లు ఈ కరపత్రాలు పేర్కొన్నాయి.

రెడ్ గార్డు పత్రికల సంఖ్య తగ్గింపు

అధికార రెడ్ గార్డు పత్రికల సంఖ్యను త్వరలోనే 10 కి పరిమితం చేయాలని తమను తమ నిన్న పెకింగ్‌లో వెలసిన గోడ పత్రికలు పేర్కొన్నాయి.

సాంస్కృతిక విప్లవం జాతీయ సంపదను నష్టపరా చేయరాదన్న ఇటీవలి సిద్ధాంతాల నమసరించి ఈ నిర్ణయం గైకొన బడుతుంది.

ప్రత్యేక సందర్భాలలో మినహాయించి రెడ్ గార్డులను స్థితులను అనుసరించి లారీలను తమకంటే విలువైన ప్రదేశ నాయకులకూ ఇక ముందు ఇవ్వబోరని సూచనా ఈ గోడ పత్రిక తెలిపింది.

ప్రస్తుతం టైపాలో అనేక వందల రెడ్ గార్డు పత్రికలు ప్రచారంలో వున్నాయి.

ఇసోర సబ్సిడీల పెంపును కేంద్రం నిరాకరణ

న్యూఢిల్లీ, జూన్ 12

ప్రస్తుతం రు. 190 కోట్ల వ్యయంతో ఇస్తున్న ఆహార సబ్సిడీలను పెంచడానికి దేశ ఆర్థికశక్తి అనుమతించదని నేటి రాజ్యసభ సమావేశంలో కేంద్ర ఆహార మంత్రి శ్రీ జగ్‌జీవన్‌రామ్ అన్నారు.

ఇటీవల పలువురు పెరిగిన వస్తువుల ధరలు ప్రత్యేకించి పేదలకు అత్యావశ్యకమైన ఆహార సబ్సిడీలు ఇవ్వడం ప్రభుత్వ బాధ్యత అని సభ్యులు శ్రీ నిరేన్ ఘోష్ అనుబంధ ప్రశ్నపేసిన మీదట మంత్రి ఇలా సమాధానమిచ్చారు.

కరువుతాండవిస్తున్న ప్రాంతాలలోని అస్థిరతను తగ్గించడానికి తీసుకున్న చర్యలు సరిపడ లేవని ఆహార మంత్రి అంగీకరించారు. సమాజం చితకాలను చేపట్టడానికి అనేక స్వచ్ఛంద సంస్థలను తాను కోరానని ఆయన అన్నారు.

అంతకుముందు ఒక సభ్యుడు పేసిన ప్రశ్నకు ఆహారశాఖ సహాయ మంత్రి సుబ్బారావు మాట్లాడుతూ, ఆహార ధాన్యాల కొరతవలన తొలుపిన పరిస్థితిని తక్కువచేయడానికి వాక్ డిపోల ద్వారా ఆహార ధాన్యాలను సరఫరా చేసే విధానాన్ని క్రమంగా విస్తరించ జేస్తున్నామని అన్నారు.

నవ భారతం

'కాంగ్రెసు కుట్రలు సాగవు'

బీహారు ప్రభుత్వాన్ని కూలద్రోసేందుకు పన్నిన దుష్టపథకంపై కమ్యూనిస్టు నాయకుని హెచ్చరిక

పాట్నా, జూన్ 12

1951 లో కేరళలో కమ్యూనిస్టు ప్రభుత్వాన్ని కూలద్రోసినట్లుగా 1967 లో కాంగ్రెసేతర ప్రభుత్వాలను కూలద్రోయడం సాధ్యంకాదన్న విషయం కాంగ్రెసు కేంద్ర నాయకత్వం గుర్తించడం అవసరమని బీహార్ కమ్యూనిస్టు సమితి కార్యదర్శి శ్రీ బి. నాథ్ పాండే నిన్న ఇక్కడ హెచ్చరించారు.

1959 లో ఒక్క కేరళలోనే కాంగ్రెసేతర ప్రభుత్వం వున్నది. కాని ఈనాటి పరిస్థితి వేరు. దేశంలోని యాభై కోట్ల జనాభాలో 30 కోట్లమంది ప్రజలు కాంగ్రెసు నువ్వపాలన పరిధిలోనుంచి బయటపడాలని అయన వివరించారు.

బీహారు ఐక్య సంఘటన మంత్రివర్గంపై నిందారోపణలు అభిమానా, బీహారు రాష్ట్ర కాంగ్రెసు కార్యవర్గ సభ్యుడు రాష్ట్రపతికి, ప్రధాన మంత్రికి వినతిపత్రాలు సమర్పించాలని చేసిన నిర్ణయం ఏ వ్యాఖ్యానమో శ్రీ పాండే ఈ హెచ్చరిక చేశారు.

బీహారులోని మహామ ప్రభుత్వాన్ని కేంద్రం జోక్యంద్వారా కూలద్రోయించాలన్న కుట్రలో ఇది మొదటి దశ ఘట్టమని అయన అన్నారు.

బీహార్ ఐక్య సంఘటన ప్రభుత్వం ప్రజా సమస్యలను పరిష్కరించలేక, తీవ్ర జటిలం అర్థికతను ఎదుర్కొనలేక అశక్తమైనదని కాంగ్రెసు నాయకులు గత మూడు నెలలుగా ఎగతాళిలను కలుపుతూ వస్తున్నారు. అ కలలు కల్లలని ఇప్పుడు తెలిసిపోయింది.

ఐక్య సంఘటన ప్రభుత్వం పోలీసుల ప్రవర్తనపై విధించిన పరిమితులవల్ల రాష్ట్రంలో అశాంతి నెలకొనుచుంది. ఐక్య సంఘటన ప్రభుత్వం రాష్ట్ర ప్రభుత్వోద్యోగులకు, ఉపాధ్యాయులకు, మున్సిపల్ ఉద్యోగులకు, రవితరులకు జీతాలు పెంచడంవల్ల ఆర్థిక అవాంతర పరిస్థితి ఏర్పడుతుందని, ఐక్య సంఘటన ద్రిద్రమైపోతుందని కాంగ్రెసు నాయకులు అనుకున్నారు.

బీహారులో ధరల పెరుగుదలకు ప్రధాన కారణం కేంద్రం తగినంతగా ఆహార పదార్థాలను రాష్ట్రానికి సరఫరా చేయలేకపోవటమన్న విషయం అందరికీ ప్రజలు ఎక్కడ అర్థం చేసుకోగలరులే అని వారు భ్రమపడ్డారు.

ఈ అశక్తిని నెరవేర్చకపోవడానికి గతంలో కేరళలో చేసినట్లుగానే, బీహారు ప్రభుత్వాన్ని కేంద్ర ప్రభుత్వంచేత రద్దుచేయించాలన్న కుట్రను వారు ప్రారంభించారని అయన తెలిపారు.

ఈ ఎత్తిపొడుపులో బీహారు ప్రజల ప్రశాంతత మీద కేంద్ర ప్రభుత్వం వెనుక మరింత ఎక్కువగా నమ్మకముంచకూడదని, ఐక్యసంఘటనలోని రాజకీయ పక్షాల మధ్య సంప్రదాయం మరింత పటిష్టపరచటం చేయాలని, మిత్రపక్షమైన కాంగ్రెసు నాయకుల దుష్ట పథకాన్ని నమ్మకుండేటట్లు ఐక్యసంఘటన రూపొందించిన 33 అంశాల కార్యక్రమాన్ని త్వరగా అమలుజరపాలని బీహారు రాష్ట్ర కమ్యూనిస్టు సమితి కార్యదర్శి తన ప్రకటనలో వక్కాణించారు.

నక్సల్‌బరీ - బెంగాల్ మంత్రివర్గబృందం

సిలిగురి, జూన్ 12

ఉత్తర బెంగాల్‌లోని నక్సల్‌బరీ ప్రాంతంలో పరిస్థితిని స్వయంగా పరిశీలించడానికి అవసరమైన రాష్ట్రమంత్రులతో కూడిన బృందం విశేషాధికారాలతో నేడిక్కడకు వచ్చింది.

మంత్రివర్గ బృందం ఇక్కడకు రాగానే పోలీసు అధికారుల వారసను నాలుగు గంటలపాటు విన్నది. పోలీసు ఉన్నతాధికారులు నక్సల్‌బరీ పరిస్థితిపై మంత్రివర్గ బృందానికి సవివరమైన నివేదికలు సమర్పించారు.

ప్రభుత్వంవద్దగల బలమైన భూముల సంపదకాన్ని గురించి వారు ప్రధానంగా పర్యవేక్షించారు.

నక్సల్‌బరీలోని వివిధ ప్రాంతాలనుంచి వచ్చిన 700 మంది ప్రజల దెప్పేదానిని కూడా మంత్రులు వినదలుస్తున్నారు. అనంతరం మంత్రులు స్థానిక ఐక్యసంఘటన నాయకులతో సమావేశమవుతారు.

అజయ్ ముఖర్జీ వివరణ

నక్సల్‌బరీలో పరిస్థితి పర్యవసానం కేవలం పోలీసుల చర్యలు ద్వారా మాత్రమే సాధ్యంకాదని బెంగాల్ ముఖ్యమంత్రి శ్రీ అజయ్ ముఖర్జీ కలకత్తాలో ఎత్తిచూపి వివరించారు. మొదటి తన సమస్యను అర్థిక, రాజకీయ స్థాయిలో పరిష్కరించడ ప్రయత్నిస్తానని. అటు తరువాతనే పోలీసు చర్యలు తీసుకోగల్గుతుని అయన అన్నారు.

ప్రభుత్వం వశంలోవున్న బలమైన భూములు చాలా కాలంగా పడావుగా పడివుంటున్నాయని, వాటిని ప్రజలకు పంపకం ద్వారా ప్రజలలోని అసంతృప్తిని తొలగించవచ్చునని. అలా కాక పోలీసు చర్యలు ద్వారా సమస్యలను పరిష్కరించడ జూస్తే అనవసర జనసమర్థనాటు సంఘర్షణలు విస్తరిల్లే ప్రమాదం కూడా కలదని శ్రీ అజయ్ ముఖర్జీ హెచ్చరించారు.

నక్సల్‌బరీలో పర్యటిస్తున్న మంత్రివర్గ బృందం విశేషాధికారాలతో వెళ్ళుతున్నదని, అక్కడి పక్కడి నిర్ణయాలు చేసి, అమలుజరిపే అధికారాన్ని ఈ బృందానికి మంత్రివర్గం యిచ్చిందని, ఆ బృందంలో రెవెన్యూ మంత్రి శ్రీ కోనార్ కూడా వున్నారని అయన తెలిపారు.

మార్క్సిస్టు పార్టీలోని అతి తీవ్రవాద వర్గానికి అవకాశం లేని విధంగా నక్సల్‌బరీ పరిస్థితిని తక్కువచేయడానికి ఐక్యసంఘటన మంత్రివర్గం నిర్ణయించినదని అయన అన్నారు.

జాతీయకరణ కార్యక్రమం అమలులో కార్మికులతోడ్పాటు

నాగర్‌కోయిల్, జూన్ 12

మద్రాసులో బస్సు రవాణాను పూర్తిగా జాతీయం చేయాలన్న రాష్ట్రప్రభుత్వ కార్యక్రమాన్ని అమలు జరపడంలో బస్సు రవాణా కార్మికుల ప్రభుత్వంతో సహకరించాలని ఎల్కే ఎర్నాకుళం మంత్రి శ్రీ కుంజన్నాపిళ్ళ నేడిక్కడ కార్మికుల సభలో ప్రసంగిస్తూ విజ్ఞప్తి చేశారు.

పి. ఆర్ టీసీ నిలుపచేసే నగలను బస్సులో సరిచేసుకోవడం వారికి, ఆ నగలను భద్రంగా చేర్చిన ఆర్. టి. సి. కండక్టరుకు మంత్రి రు. 101/- బహుమతి యిచ్చారు.

డాంగే ప్రసంగం

(1 వ పేజీ తరువాయి)

పాలకులకు సంబంధించిన అరబ్ దేశాలను, ఆర్థికంగా రాజకీయంగా ఖిన్న దేశాలపై ఎదురించే అరబ్ రాజ్యాలను ఒక త్రాటిపైకి తేవడానికి నాజర్ నాయకత్వంలో ఐక్య అరబ్ రిపబ్లిక్ కృషి చేస్తున్నదని శ్రీ డాంగే పేర్కొంటారు.

సోవియట్ పాత్ర

ఎత్తిమాసియా యుద్ధంలో అరబ్ దేశాలకు సోవియట్ సహాయం పంపా సోవియట్ యూనియన్ చేసినదని, సోవియట్ యూనియన్ ఎదురు దెబ్బలు తిని, అమెరికన్ సామ్రాజ్యవాదులు ఈ యుద్ధంలో నాటో బలాన్ దోక్కుం కల్పించకోన లేకపోయారని శ్రీ డాంగే వివరించారు.

సామ్రాజ్యవాదులకు తమ పంతములు ఎదురించే దేశాలు ప్రజలకు సోవియట్ యూనియన్ అనుకూలం. సాంకేతిక పరిజ్ఞానం పారిశ్రామిక అభివృద్ధి సహకారం మరియు వాణిజ్యం ద్వారా తోడ్పడుతున్నదని అయన అన్నారు.

ప్రపంచంలో ఏ యుద్ధ మహాక్రమం జరిగినా, అక్కడకు సోవియట్ సైన్యాలను తరిలించాలని ఆలోచనం సరియైనదని అయన స్పష్టం చేశారు.

ఇజ్రాయిల్ చేతిలో అరబ్ దేశాలు ఓడిపోవడం కేవలం తాత్కాలికమైనదని, సోవియట్ యూనియన్ ఎప్పుడూ అదిగా పరాజయాలు పొందుతూనే వచ్చినదని అలాగే అరబ్ దేశాలుకూడా తమ శక్తి సామర్థ్యాలను కూడదీ

ఉప రాష్ట్రపతికి సైతం తప్పని ఆకాశవాణి 'కత్తెర'

రాజ్యసభలో శ్రీ భూపేష్ గుప్త వెల్లడి

న్యూఢిల్లీ, జూన్ 12

ఉపరాష్ట్రపతి ప్రసంగంపైన సైతం ఆకాశవాణి 'సెన్సార్' (కత్తిరింపు) ప్రయోగించిన యిటీవలి ఒక ఉదంతాన్ని కమ్యూనిస్టు పక్ష నాయకులు శ్రీ భూపేష్ గుప్తా నేడు రాజ్యసభలో ప్రస్తావించారు.

భారత రాజ్యాంగంలోని ఆర్టికిల్ హోబల్ మీద విదేశీయులుండి వచ్చే విరోధ యాత్రికుల ఆకర్షణకోసం ఉపయోగించి 'తిరుగుబాటు గోపురం' నిర్మాణం గురించి రాజ్యసభలో జరిగిన చర్చసందర్భంగా సభాపతి శ్రీ వి.వి. గిరి చేసిన కొన్ని ప్రయోజనకరమైనవ్యాఖ్యలను, ఆకాశవాణి అధికారులు ఒక్క ప్రసారంలో మాత్రం చెప్పి, మిగతా ప్రసారాల్లో తొలగించి వేశారు అని శ్రీ గుప్తా చెప్పారు.

గృహనిర్మాణం, పన్నుల మంత్రిత్వశాఖలోని కొందరు ఉన్నతాధికారుల జోక్యంవైనే యిది జరిగింది అని ఆయన అన్నారు.

(తన సమస్యపై సభలో గత వారం చర్చ జరిగింది. సభలోని అన్ని ఎజెండా యిటీ విషయం ఎట అన్న మీమాంసతున్నందువల్ల సభలో ఆ సమస్య ఒక గంటపాటు చర్చకు అనుమతియిస్తానని సభాపతి ఆనందర్భంలో హామీ యిచ్చారు.)

తన ప్రసంగం మధ్యలో అంతగా పట్టింపు చూపనవద్దని. కొన్ని సార్లు ఆకాశవాణిలో తనకు అతిగా 'ప్రచారం' లభిస్తుందని తాను అనుకుంటూ వుంటానని సభాపతి అన్నారు.

"మీరు అవి వయాన్ని పట్టించుకోకపోవచ్చు. మాకు పట్టింపు వుండక తప్పదు తదుపరి ప్రసారాల్లో మీ వ్యాఖ్యలను తొలగించడం ఎలాజరిగిందో పర్యవేక్షించి సంతకాయిస్తే చెప్పుకొని తీరాలి" అని శ్రీ భూపేష్ గుప్తా అన్నారు.

ఇందులు సంబంధించిన సభావృత్తాంతాన్ని ఆ మంత్రికి ఎంపించవలసిందిగా సభాపతి ఆదేశించారు.

రైల్వే ఛార్జీల పెంపుదలపై విమర్శ

రాజ్యసభలో కాంగ్రెసు, ప్రతిపక్ష సభ్యులచే

న్యూఢిల్లీ, జూన్ 12

రైల్వే ప్రయాణీకుల ఛార్జీల, సరకుల రవాణా రేట్లలో ప్రభుత్వం తలపెట్టిన పెంపుదలకు నేటి రాజ్యసభ సమావేశంలో కాంగ్రెసు, ప్రతిపక్ష సభ్యులు ఇరువురు విమర్శించారు. రైల్వే బడ్జెటుపై నేడు చర్చలు వారంరోజుల సందర్భంగా ఈ విమర్శ వచ్చింది.

సరకుల రవాణా రేటును పెంచబూడదని కాంగ్రెసు సభ్యులు శ్రీ వి.జగన్నాథరావు కోరారు.

